# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది : 29 ఆగస్టు, 2022.**

ప్రచురణార్థం/ప్రసారార్థం :

కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను, రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని, స్థానిక సంస్థలను బలోపేతం చేయటం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

వి.శ్రీనివాసరావు తనను కలిసిన సర్పంచ్‌ల బృందంతో మాట్లాడుతూ సర్పంచులు గెలిచి సంవత్సరం పైన అవుతున్నా ఇప్పటికే రెండుసార్లు సర్పంచ్‌లకు తెలియకుండా దుర్మార్గంగా నిధులు కరెంట్ బిల్లుల పేరుతో లాగేసుకోవడంతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి చేయలేక సర్పంచులు ఉత్సవ విగ్రహాలు లాగా ఉన్నారని అన్నారు. ఇప్పటికే సర్పంచులు కరోనా సమయంలో ప్రజల ఆరోగ్యం కాపాడుకోవటం కోసం అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. అలాగే అనేక వర్కులు చేయటం జరిగింది. ఇప్పటికీ ఆ బిల్లులు రాక సర్పంచులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున 15వ ఆర్థిక సంఘం నిధులు పక్కదారి పట్టించకుండా ముఖ్యమంత్రి గారు చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 379 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం జరిగింది. రాజ్యాంగం ప్రకారం ఈ నిధులను గ్రామ పంచాయతీలలో కొత్త బ్యాంకు ఖాతాలలో జమ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉన్నది. రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి గుల్జార్ గారు రు.379 కోట్లు ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల క్రింద జమ చేసుకునే దానికి యు.వో. నోట్ రిలీజ్ చేయడం జరిగింది. దానికి అనుబంధంగా జీవోలను ఇవ్వడం జరిగింది. ఆర్థిక శాఖ కార్యదర్శి ఇచ్చిన యు.వో. నోట్లు మరియు అనుబంధ జీవోలను తక్షణం రద్దు చేయాలి. ఈ నిధులను పంచాయతీ ఖాతాల్లోనే జమ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన గ్రామ పంచాయితీల అనుమతి లేకుండా ఏ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం గానీ లేదా కేంద్ర ప్రభుత్వం గానీ మళ్లించటం చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని వారు తెలిపారు. ఒకవేళ గ్రామపంచాయతీ విద్యుత్ శాఖ వారికి బకాయిలు ఉంటే నిధులను డైరెక్టుగా గ్రామపంచాయతీ ఖాతాల్లో వేసిన తర్వాత విద్యుత్ శాఖ వారు సర్పంచ్‌ల నుంచి చెక్కులు తీసుకోవాలి అని సూచించారు. డైరెక్ట్‌గా రాష్ట్ర ఆర్థిక శాఖ వారే పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, ఇతర అధికారులతో చర్చించి డబ్బులు డైవర్ట్ చేయటం అనేది చట్ట విరుద్ధం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీల ఖాతాల్లో వేయాలని వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

J. Jayaram

**(జె.జయరాం)**
ఆఫీసు కార్యదర్శి